# అల్లరి
ALLARI



## చెప్పుకోండి

- నీరు తగిలితే గుప్పెడు.. ఎండ తగిలితే గంపెడు.. ఏంటది?

  **- దూది**


- కుడితి తాగదు. మేత మెయ్యదు. కానీ, కడివెడు పాలు ఇస్తుంది?

  **- తాటిచెట్టు**

- చింపిరి గుడ్డలు.. బంగారం లాంటి బిడ్డలు!

  **- మక్కజొన్న**

## పెద్దల మాట



కళ్లకు రెప్పలు ఉన్నట్లే.. పనికి విశ్రాంతి ఉండాలి.

**- రవీంద్రనాథ్ ఠాగూర్**

## జతచేయండి






**కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి**

## శెంపదెబ్బ

...పత్తిపాక మోహన్

**ఒకపారి** నస్రుద్దీన్ టేలకాడ కూసోని చాయి తాగుతాండు. నస్రుద్దీన్ అంటెనే.. అదే ఊళ్లె ఉండె ఇంకో ఆయినెకు మిరమిర గుంటది. ఒక్కడే టేలకాడ కూసునుడు సూశి.. 'దొరికిండు బిడ్డ!' అనుకుంట, ఉరికురికి వోయి నస్రుద్దీన్ శెంపమీదికెల్లి ఒక్కటిచ్చిండు. ఏమైందో సమజ్‌గాలేదు మనోనికి. అటీటు సూశెటాలకు కొట్టినోడు ఆన్నే నిలవడి.. కిలకిల అంట నవ్వవట్టిండు. ఆల్లీల్లను విల్సి.. కొట్టినోన్ని గొరగొర గుంజుకుంట ఖాజీ తానికి తీస్కపోయి ఫిర్యాదయ్యిండు. ముచ్చటంత ఇన్న ఖాజీ.. దెబ్బకొక్క బంగారం రూపాయి ఇయ్యిమని హుకుమేశిండు. ''సరే.. ఇంటికోయి తెత్త!'' అంట పోయినోడు.. నాలుగ్గంటలైనా రాలేదు. దాంతోని నస్రుద్దీన్ సర్రున ఉరికి ఖాజీ శెంపమీద గట్టిగ గొట్టిండు. ''ఇగో! నేను ఇంటికివోతున్న.. ఆయినె బంగారం రూపాయి తెచ్చిచ్చినంక.. నీ బాకీ శెల్లు వెట్టుకో!'' అంట అక్కణ్నుంచి వేయిండు.




## మీకు తెలుసా?



ఆరెంజ్.. ఈ పేరు మొదటగా పండ్లకే ఉండేది. ఆ తర్వాత.. వాటి రంగును 'ఆరెంజ్ కలర్'గా వ్యవహరిస్తున్నారు. అయితే.. ఈ ఆరెంజ్ పండ్లు అన్ని ప్రాంతాల్లోనూ ఇదే రంగులో ఉండవు. ఆగ్నేయాసియా లోని కొన్ని ప్రాంతాల్లో ఆకుపచ్చ రంగులో కనిపిస్తాయి. వియత్నాం, థాయ్‌లాండ్ లాంటి దేశాల్లో ఆరెంజ్ పండ్లు పూర్తిగా పండినప్పటికీ ఆకుపచ్చగానే ఉంటాయి.


## టంగ్ ట్విస్టర్స్

Send toast to ten tense stout saints' ten tall tents

## పూరించండి



be_tr_ot



pe_pe_

**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**

## పద్యం - జ్ఞానం

**చదువు జదువకున్న సౌఖ్యంబులును లేవు**
**చదువు జదివెనేని సరసుడగును**
**చదువు మర్మమెరిగి చదువగ చూడుము**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** చదువు లేనివారికి సౌఖ్యం లభించదు. చదువుకున్న వాడే సజ్జనుడు. చదువుకోవాలనే అభిలాష ఉండేవాడు.. విద్యలలోని సారాన్ని, మర్మాన్ని గ్రహించడానికి చదవాలి. అంతేకానీ, వృథా పఠనాలతో ఎలాంటి ప్రయోజనమూ ఉండదు.